# 'కాసాని' గెలుపు.. బీసీల సాధికారతకు నాంది



**బీసీ బిడ్డ గెలుపునకు కంకణబద్ధులై పనిచేయాలి**

**కులహంకారంతోనే బీసీల్లో చిచ్చుపెడుతున్న కాంగ్రెస్ నేతలు**

**బీసీ అభ్యర్థి గెలుపుతోనే బీసీలకు సామాజికంగా న్యాయం**

నీతి, నిజాయితీ, నిబద్ధతతో బీసీలంతా సంఘటితంగా పోరాడితే రాజ్యాధికారం సాధ్యమవుతుందని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. యాచించే స్థాయి నుంచి రాజకీయంగా శాసించే స్థాయికి ఎదగాలని నేతలు పిలుపునిస్తున్నారు. జనాభాలో బీసీలు అధికంగా ఉన్నప్పటికీ పార్లమెంటులో ప్రాతినిధ్యం లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీసీలను ఎదగకుండా చేస్తున్న కాంగ్రెస్ నేతల కుట్రలను చేవెళ్ల లోక్‌సభ నుంచే తిప్పికొడదామంటున్నారు. మభ్యపెట్టడం ఇక సాగదని.. ఆధిపత్య వర్గాల పార్టీలకు తెల్చి చెప్పాల్సిన సమయం వచ్చిందని నేతలు పేర్కొంటున్నారు. మన ఓట్లు మనమే వేసుకుందాం.. అనే నినాదాన్ని అన్ని గ్రామాలకు, బీసీ కులాలకు చేరేటట్లు చేసి మేల్కొలుపుదామని చెబుతున్నారు. బీసీ బిడ్డ కాసానిని గెలిపించే బాధ్యతను బీసీలంతా తీసుకుని కంకణబద్ధులై పనిచేయాలని వారు కోరుతున్నారు. కాసాని గెలుపుతో బీసీల సాధికారతకు నాంది పలకడమేగాక బీసీలోని అన్ని కులాలకు సామాజికంగా న్యాయం జరుగుతుందని బీసీ సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు.

**- రంగారెడ్డి, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ)**

### కాసాని గెలుపునకు కృషి చేయాలి



చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బీసీ బిడ్డ కాసానికి టికెట్ ఇచ్చి బీఆర్ఎస్ ఈ వర్గంపై తన చిత్తశుద్ధిని చాటుకున్నది. జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని బీసీల్లో ఐక్యతను నిరూపించుకుందాం. ఇతర పార్టీలు బీసీ వర్గాలకు సీటు ఇవ్వకపోవటంతోపాటు.. అవహేళనగా మాట్లాడటం సరికాదు. బీసీలు సైతం ఈ ఎన్నికల్లో విజ్ఞతతో వ్యవహరించాలి.

**- శివ, గొట్టిముక్కల, వికారాబాద్**

### బీసీల ఓట్లే అధికం



అన్ని కులాల్లో బీసీల ఓట్లే అధికంగా ఉన్నాయి. తక్కువ శాతం ఉన్న కులాల వారు రాజకీయాల్లో రాణిస్తున్నారు. బీసీలను ఎన్నో ఏండ్లుగా అణగదొక్కుతున్నారు. ఇప్పటికైనా బీసీలు ఏకమై అహంకారంతో బీసీలను చులకనగా చేసి మాట్లాడుతున్న నేతలకు బుద్ధిచెబుదాం. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని బీసీల సత్తా ఏంటో చూపిద్దాం.

**- శ్రీనివాస్, గొట్టిముక్కల, వికారాబాద్**

### బడుగుల ఐక్యతను చాటి.. కాసానిని గెలిపిద్దాం



బడుగుల కోసం పోరాటం చేసే వ్యక్తి కాసానిని పార్లమెంట్ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించుకుంటాం. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీల కోసం పోరాటం చేసే వ్యక్తి జ్ఞానేశ్వర్. ప్రజా సంక్షేమం కోసం పాటుపడే నాయకుడు కాసాని గెలుపునకు అందరూ కట్టుబడి ఉండాలి. జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుని అహంకారపూరిత నేతలకు గుణపాఠం నేర్పాలి.

**- లక్ష్మప్ప, తాండూరు**

### ముదిరాజ్ బిడ్డను గెలిపించుకుంటాం



బీసీ నేత కాసానిని గెలిపించుకుంటాం. 96 కులాల ఐక్యవేదిక సాక్షిగా పార్లమెంట్ ఎన్నికల్లో జ్ఞానేశ్వర్‌కు మెజార్టీ తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం. ముదిరాజ్‌లకు పార్టీ అండగా ఉన్నది. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ విజయం ఖాయం. ఈ ప్రాంతంపై పూర్తి అనుభవం ఉన్న నేత కాసానిని ఎంపీగా గెలిపించుకుంటే చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.

**- శివరాజ్, తాండూరు**

### చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా చాటుదాం



పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా ఏంటో చూపిద్దాం. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలంతా ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. బీసీ నేతకు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా టికెట్ కేటాయించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. చేవెళ్ల బరిలో నిలిచిన కాసాని జ్ఞానేశ్వర్ బీసీల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు.

**- రాజుగౌడ్, హైతాబాద్, షాబాద్ మండలం**

### కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం



చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. బీసీలకు దమ్మూ, ధైర్యం ఉంటే కాసానిని గెలిపించుకోవాలని ఓ నాయకుడు విసిరిన సవాల్‌ను బీసీలంతా గమనించి ఓటు రూపంలో మన సత్తా చాటాలి. గతంలో ఎంపీలుగా ఉన్న నాయకులు సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్న విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు.

**- దినేశ్‌యాదవ్, కుమ్మరిగూడ, షాబాద్ మండలం**

### బీసీ బిడ్డ కాసానిని పార్లమెంట్‌కు పంపుతాం



బీసీ బిడ్డ కాసానిని పార్లమెంట్‌కు పంపి బీసీల ఐక్యతను చాటుతాం. ఏండ్ల కాలం నుంచి బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న కొంతమంది కాసాని జ్ఞానేశ్వర్‌కు టికెట్ ఇస్తే ఎలా గెలిపిస్తారని వెకిలి చేష్టలు చేస్తున్నారు. బీసీ బిడ్డ జ్ఞానేశ్వర్‌కు అండగా ఉంటాం. పార్లమెంట్‌లో బీసీల అభివృద్ధి కోసం గొంతెత్తే నాయకుడు కాసానిని గెలిపిస్తాం.

**- శ్రీధర్‌గౌడ్, గౌడ సంఘం నాయకుడు, పాలమాకుల**

### బీసీ బిడ్డను గెలిపించి సత్తా చాటుతాం



బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి సత్తా చాటుతాం. చేవెళ్లకు ఎంపీ నియోజకవర్గం నుంచి బహుజన బిడ్డ కాసానిని గెలిపించి పార్లమెంట్‌లో బీసీలకు రావాల్సిన నిధులు తీసుకువచ్చేలా చూస్తాం. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుతో అగ్రవర్ణాల్లోని కొంతమంది నాయకులకు తగిన బుద్ధి చెబుతాం.

**- ఆంజనేయులు ముదిరాజ్, బీసీ నాయకుడు, శంషాబాద్**

### బహుజనులమంతా ఏకం అవుదాం



బహుజనులమంతా ఏకం అవుదాం. కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం. అహంకారపరులు బీసీలకు దమ్ములేదని ఎగతాళిగా మాట్లాడుతున్నారు. అమ్ముడుపోయేవాళ్లని.. ధైర్యం ఉంటే బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలని సవాల్ విసురుతున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఏకం చేసి చేవెళ్ల గడ్డపై విజయ కేతనం ఎగురవేద్దాం.

**- విజయ్ కుమార్, బీసీ సంఘం నాయకుడు**

### బీసీల ఓట్లు చీలిపోకుండా చేద్దాం



చేవెళ్ల నియోజకవర్గంలో ఉన్న ప్రతి బీసీ ఓటరును కలుద్దాం. బీసీల సంక్షేమానికి నిరంతరం కృషి చేసిన కాసానిలాంటి పెద్ద మనిషిని గెలిపించుకుందాం. బీసీలం చీలిపోతే చిన్న చూపు చూస్తారు. అలాంటి పరిస్థితి రాకుండా చూద్దాం. సంఘటితమవుదాం. బీసీల సత్తా చాటుదాం. అత్యధికంగా ఉన్న బీసీలను అగౌరవపరుస్తున్న అహంకారపరులకు గుణపాఠం చెబుదాం.

**- ఆనంద్ గౌడ్, గౌడ సంఘం నాయకుడు**

### బీసీల ఐక్యతతో జ్ఞానేశ్వర్‌కు ఓటేసి గెలిపిస్తాం



బీసీలందరం ఐక్యతతో ఉండి ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ నుంచి బరిలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓట్లేసి గెలిపిస్తాం. గతంలో కాసాని జ్ఞానేశ్వర్ 96 బీసీ కులాలను ఏకం చేసేందుకు కృషి చేశారు. కాంగ్రెస్, బీజేపీలు రెడ్డి సామాజిక వర్గాలకు టికెట్లు ఇచ్చారు. రెడ్డీలను ఓడించి కాసానిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం.

**- రవిగౌడ్, అంగడి చిట్టంపల్లి, పూడూరు మండలం**

### కాసాని గెలుపు ఖాయం



ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం. ఆయన గతంలోనే ఈ ప్రాంతానికి చెందిన బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారు. అలాంటి నాయకుడు పార్లమెంట్‌కు వెళ్తే నిరుపేదల సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి చెందుతారు. బీసీ నాయకుడికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వడం అభినందనీయం.

**- అశోక్, దేవనోనిగూడెం, పూడూరు మండలం**

### కలిసికట్టుగా పోరాటం చేద్దాం



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నాయకులు అహంకారంతో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి బీసీలంటే అర్థమయ్యేలా గుణపాఠం చెప్పాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుండా మనల్ని మనం కాపాడుకునే ప్రయత్నం చేద్దాం. బీసీ అభ్యర్థి కాసానికి మద్దతిచ్చి గెలిపించాలి.

**- శేఖర్, మాదాపూర్**

### బీసీ నేతకే మద్దతివ్వాలి



కులమతాలను అనేక మంది రాజకీయాలకు ముడిపెడుతున్నారు. కుల పిచ్చితో ఇష్టం వచ్చినట్లు ఇతర కులాలను కించపరిచేలా మాట్లాడటం ఎంతవరకు సమంజసం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీల గురించి తమ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. కాసానిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బీసీల బలమెంటో తెలియజేస్తాం.

**- రవికుమార్, హాఫీజ్‌పేట్**



ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రహ్మత్‌నగర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తదితరులు

# బీఆర్ఎస్‌దే విజయం..

## సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్

వెంగళరావునగర్, ఏప్రిల్ 24 : సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం అని ఆ పార్టీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీలను తిప్పికొట్టాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం, రహ్మత్ నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ..పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. కేంద్రంలో కీలకంగా ఉండటానికి బీఆర్ఎస్‌కు విజయాన్ని అందించాలని కోరారు. పద్మారావుకు అడుగడుగునా ఓటర్లు బహ్మరథం పట్టారు.



అభ్యర్థి పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌లకు స్వాగతం పలికి సన్మానించిన కమిటీ సభ్యులు

## ర్యాష్ డ్రైవింగ్.. యువకుడిపై కేసు

బంజారాహిల్స్, ఏప్రిల్ 24: మితిమీరిన వేగంతో కారు నడిపిస్తూ ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడిన యువకుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం రాత్రి బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు చౌరస్తా నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్‌వైపు పోర్షే కారు( టీఎస్ 07సీడీ 9292) వేగంగా దూసుకువెళ్లింది. భారీ శబ్దంతో రేసింగ్‌ను తలపిస్తూ కారు దూసుకువెళ్తుండడంతో రోడ్డుపై వెళ్తున్న ఇతర వాహనదారులు ఉలిక్కి పడ్డారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తమై కారును ఆపారు. కారు నడిపిస్తున్న యువకుడిని ప్రశ్నించగా లైసెన్స్ లేదని తేలింది. చెన్నైకి చెందిన నిర్మల్ కృష్ణన్ పేరుతో కారు ఉన్నట్లు గుర్తించారు. కారు నడిపిస్తున్న యువకుడు కూకట్ పల్లి సమీపంలోని కలశ్ హిల్స్‌కు చెందిన దాడి జగన్(19) పై చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.






# ఇంటర్‌లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ



వినోద్ కుమార్-ఎంపీసీ (983 మార్కులు)



గోపాల్-బైపీసీ (989)

వ్యవసాయ యూనివర్సిటీ, ఏప్రిల్ 24 : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో రాజేంద్రనగర్ గిరిజన ప్రతిభా కళాశాల విద్యార్థులు రాణించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 96 శాతం, ప్రథమ సంవత్సరం విద్యార్థులు 95 శాతం రాణించారని టీడీడబ్ల్యూ ఐఐటీ స్టడీ సెంటర్ ప్రిన్సిపాల్ గట్ట సురేందర్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ నుంచి కె.వినోద్ కుమార్ వెయ్యికి 983, భువన్‌కు 980 మార్కులు , బైపీసీలో కె.గోపాల్ వెయ్యికి 989, రోహిత్‌కు 984 మార్కులు వచ్చాయని అన్నారు. మొత్తం 173మంది విద్యార్థులకుగాను ఏ గ్రేడ్ 146, బీ గ్రేడ్ 14, సీ గ్రేడ్ 02 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు వంద శాతం పాసయ్యారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

– బండ్లగూడ,ఏప్రిల్ 24: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ డంకా మోగించారు. రాష్ట్ర స్థాయిలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో పి.నిష్ట 987 మార్కులు, ఎంపీసీలో రాణి 940 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎర్ర అంజయ్య తెలిపారు.ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు బీఆర్ఎస్‌వే

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి

బంజారాహిల్స్, ఏప్రిల్ 24: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ సీట్లను బీఆర్ఎస్ పార్టీ సాధించడం ఖాయమని హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ 'పోరుబాట' పేరుతో చేపట్టిన బస్సు యాత్ర ప్రారంభోత్సవంలో బుధవారం ఎమ్మెల్యే మాగంటితో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నాలుగు నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అసలు నైజం బయటపడిందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడం చేతగాక ప్రజలను మభ్యపెట్టేందుకు బీఆర్ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని, పార్లమెంట్ ఎన్నిక ల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో పద్మారావు గౌడ్‌ను గెలిపించు కోవాలని ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు రాజ్‌కుమార్ పటేల్, దేదీప్యరావు, వెల్దండ వెంకటేశ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

### తెలంగాణ భవన్‌కు గులాబీ శ్రేణులు

ఎర్రగడ్డ, ఏప్రిల్ 24: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బుధవారం తెలంగాణ భవన్‌కు విచ్చేసిన సందర్భంగా బోరబండ, ఎర్రగడ్డ డివిజన్ల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. భవన్‌లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను వారు కలిశారు. పార్టీ పరంగా జరిగే కార్యక్రమాలకు అన్ని డివిజన్ల నుంచి ఇదే విధంగా అధిక సంఖ్యలో హాజరు కావాలని మాగంటి కార్యకర్తలతో పేర్కొన్నారు. బోరబండ డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు సంజీవ, సీనియర్ నేతలు విజయకుమార్, బాబూరావు, రొంపి బాలకృష్ణ, దేవమణి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌కు ఎన్నికల సిబ్బంది నియామకం పూర్తి..

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 24: జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సిబ్బంది నియామకం పూర్తి చేసి నట్లు అధికారులు వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో పటిష్ట భద్రతతో పాటు అడుగడుగునా నిఘా పెంచనున్నారు. జిల్లా ఎన్నికల అధికారి సారథ్యంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల పర్యవేక్షణకు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లుగా.. సికింద్రా బాద్ ఆర్డీఓ దశరథ్ సింగ్ రాథోడ్, జీహెచ్ఎంసీ యూసుఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్, ఖైరతాబాద్ తాసిల్దార్ నయీముద్దీన్‌లు వ్యవహరించనున్నారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల నిర్వహణకు 33 మంది చొప్పున సెక్టోరియల్ ఆఫీసర్లు.. పోలీస్ సెక్టోరల్ ఆఫీసర్లు, 25 మంది జీహెచ్ఎంసీ అధికారులు, 329 మంది బూత్ లెవల్ ఆఫీసర్లు, 31 మంది బీఎల్ఓ సూపర్‌వైజర్లు, 30 మంది సికింద్రాబాద్ ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, 20 మంది ఖైరతాబాద్ తాసీల్దార్ కార్యాలయ సిబ్బందిని నియమించారు. వాహనాల తనిఖీ లతో పాటు రాజకీయ పార్టీల ప్రచారాలు, ర్యాలీలు, ఎన్నికల నిర్వ హణపై నిఘా పెడుతూ ప్రతి అంశాన్ని 23 కెమెరాలు, వీడియో కెమెరాల్లో నిక్షిప్తం చేయనున్నారు. ఇందుకుగాను 54 మందితో 9 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్‌లు, 45 మందితో 9 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు, 2 వీడియో సర్వైలెన్స్ టీమ్‌లు, 3 వీడియో వ్యూవింగ్ టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు ఏఆర్ఓ నయీముద్దీన్ తెలిపారు.

## యూసుఫ్‌గూడలో పర్యటన

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 24: పార్లమెంట్ ఎన్నికల జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ పోలీస్ ఎలక్షన్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారి శశాంక్ ఆనంద్ బుధవారం యూసుఫ్ గూడ కోట్లవిజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని లోక్‌సభ ఎన్నికల డీఆర్‌సీ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రం, ఇతర సౌకర్యాల వివరాలను తెలుసుకున్నారు.

# పద్మారావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

ఎర్రగడ్డ, ఏప్రిల్ 24: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సూచన మేరకు పద్మారావుకు మద్దతుగా బోరబండ డివిజన్‌లోని పలు బస్తీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల ప్రచారంతో బోరబండ వీధులు గులాబీమయంగా మారాయి. స్వరాజ్‌నగర్‌లో జరిగిన ఇంటింటి ప్రచారానికి మహిళలు, మైనార్టీల నుంచి విశేష స్పందన వచ్చింది. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుకు ఓటేసి అధిక మెజార్టీతో విజయాన్ని అందుకునేలా అండగా ఉంటామని స్థానికులు పేర్కొన్నారు. మైనార్టీ నాయకుడు, స్వరాజ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంఏ అహ్మద్ నేతృత్వంలో చేపట్టిన ఈ ప్రచారంలో యాదగిరి, అబ్దుల్‌ఫిర్దౌజ్, ఖయ్యూం, సంజయ్, జుబేర్, చంద్రశేఖర్, యహియా, శ్యామ్, యూనుస్, అష్రఫ్, తదితరులు పాల్గొన్నారు. ఎస్ఆర్ఆర్ పురం సైట్-3 కాలనీలో జరిగిన ఇంటింటి ప్రచారంలో ఎండీ గౌస్, తిరుపతయ్య, జె.మేరి, అజయ్ కుమారి, గోపి, ప్రవీణ్, జావిద్, అక్బర్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



స్వరాజ్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న అహ్మద్, తదితరులు

# నేటి యువత సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 24 : సేవాలాల్ మహారాజ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సూచించారు. బుధవారం మండలంలోని మదన్‌పల్లి పాతతండాలో వైస్ ఎంపీపీ నీలంమోహన్‌నాయక్, మాజీ సర్పంచ్ రవీందర్‌నాయక్, మాజీ ఎంపీటీసీ మోహన్‌నాయక్‌ల ఆధ్వర్యంలో సేవాలాల్ ఆలయ నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. అనంతనం ఆయన మాట్లాడుతూ.. గిరిజనులకు ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందు కు సాగాలన్నారు. సమాజంలో ఆదర్శంగా మారినప్పుడే మంచి పేరు వస్తుందని గుర్తు చేశారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడిన నాయ కుడికి ఎప్పటికి రుణపడి ఉండాలన్నారు. దీంతో పాటు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మైహోంగ్రూపు సంస్థల ఎండీ జూపల్లి జగపతిరావు, శంషాబాద్ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, జడ్పీటీసీ తన్వీ రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్‌యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



మదన్‌పల్లి పాతతండాలో సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపన హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, వైస్ ఎంపీపీ నీలంమోహన్‌నాయక్, తదితరులు

## అన్‌లిమిటెడ్‌లో బాటమ్‌వేర్ ఆఫర్స్..




జూబ్లీహిల్స్,ఏప్రిల్24: ప్రముఖ ఫ్యాషన్ ప్రపంచం అన్‌లిమిటెడ్‌లో బాటమ్‌వేర్ ఆఫర్స్‌లో భాగంగా బై వన్ గెట్ వన్ అందిస్తున్నట్లు ప్రకటించారు. పురుషులు, మహిళల, పిల్లల కోసం బాటమ్‌వేర్‌లో 1000 శ్రేణులను ఆవిష్కరిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. 'ఆల్ ద లుక్స్' క్యాంపెయిన్లో భాగంగా మహిళలు, పిల్లలు, పురుషులకు అధునాతన శైలులతో పాటు నాణ్యత, సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తూ కార్గోస్, స్టైలిష్ జాగర్స్, చినోస్, ట్రాక్ ప్యాంట్స్, ట్రౌసర్స్, షార్ట్స్, స్కర్ట్స్ వంటి విభిన్న శ్రేణులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

## రోడ్లపై చెత్త వేయకుండా అవగాహన..

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 24 : రోడ్లపై చెత్త వేయకుండా జీహెచ్ఎంసీ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. గార్బేజ్ వనరబుల్ పాయింట్లు పూర్తిగా తొలగించి రోడ్లపై చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా బుధవారం యూసుఫ్ గూడ శ్రీకృష్ణానగర్‌లో యూసీడీ, శానిటేషన్ విభాగాల సంయుక్తాధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. రోడ్లపై చెత్త వేయకుడా స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని ఇంటింటి ప్రచారం చేపడుతున్నారు. యూసుఫ్‌గూడను స్వచ్ఛ సర్కిల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని ప్రచారం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటకిషన్ రావు ,యూసీడీ సీఓ ప్రశాంత్, ఎస్ఏఫ్ఏ రాములు, ఆర్‌పీలు, ఎస్‌హెచ్‌జీ గ్రూపుల సభ్యులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE: MAHABUBNAGAR DISTRICT AT: JEDCHERLA**
**O.S.NO. 219 OF 2023**

Between:
Dodala Raghavender & Others ... Plaintiffs
AND
Dodala Pentamma & Others .... Defendants

To,
Def No. 7: K. Sai Charan Reddy, S/o. K. Shiv Kumar Reddy, Aged about 27 years, Occ: Business, R/o. 401, DSR Tranquil 11/1, Sriswamy Ayaapa Society, Hyderabad, T.S. 500081.

**NOTICE**

Please take notice that the plaintiffs had filed the above suit for Partition and Separate Possession against the defendants herein before the Hon'ble court and coming for appearance of the above defendant No. 7 and it is posted on **11.06.2024** by the Hon'ble Court for your appearance, therefore you appeared before the Hon'ble Court through personally or through authorized counsel or otherwise, the matter will be adjudicated in due process of law. Hence this notice.

//BY ORDER OF THE COURT//
**Sd/- K. Pandu Ranga Reddy, H. Ram Singh,** Advocates
Flat No. B1, B Block, Durga Enclave R.K. Nagar, Attapur, Rajendranagar, Hyd-500048, Cell No. 9848078254